శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## శాసనమండలి సభ్యుడిగా కంచర్ల శ్రీకాంత్ ఎన్నిక



**కందుకూరు, మార్చి18, ప్రభాతవార్త** తూర్పు రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గ శాసనమండలి సభ్యుడిగా టిడిపి అభ్యర్థి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ఎన్నికైయ్యారు.ఈ మేరకు ఆయనకు శనివారం వేకువజామున చిత్తూరు జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణ్ డిక్లరేషన్ ఫారం అందించారు.ఈ ఎన్నికల్లో 2,48,360ఓటర్లు పాల్గొన్నారు.ఇందులో శ్రీకాంత్‌కు 1,24,281ఓట్లు వచ్చాయి.వైసిపి అభ్యర్థి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డికి 90,071ఓట్లు వచ్చాయి.శ్రీకాంత్ 34,108ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించారు.ఇటీవల ఈ ప్రాంతంలో జరిగిన శాసనమండలి ఎన్నికల్లో ఈ ప్రాంతంలో ఎవ్వరికీ ఇంత ఆదిక్యత లభించలేదు.ప్రస్తుత నెల్లూరు జిల్లాలోని కందుకూరుకు చెందిన కంచర్ల శ్రీకాంత్ చిన్ననాటి నుంచే తెలుగుదేశం పార్టీలో క్రియాశీలక రాజకీయాలు పాల్గొంటూ వచ్చారు.ఆయన తండ్రి డాక్టర్ కంచర్ల రామయ్య సీనియర్ జర్నలిస్ట్.2001నుంచి కందుకూరులో ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలను స్థాపించి అందరికీ సుపరిచితులుగా ఉన్నారు. శ్రీకాంత్ 2013 డిశంబర్‌లో జరిగిన స్థానిక సంస్థ ఎన్నికల్లో కందుకూరు జడ్పీటీసీ సభ్యులుగా ఎన్నికైయ్యారు. నేడు రాయలసీమ పట్టభద్రుల ఎమె ల్సీగా పోటీ చేసి గెలుపొందారు.35ఏళ్ల వయస్సులో ఆయన పెద్దల సభకు ఎన్నికవ్వడం ఈ ప్రాంత వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.శనివారం శ్రీకాంత్ చిత్తూరు జిల్లాలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తొలుత ప్రసిద్ధి చెందిన కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక ఆలయానికి వెళ్లి సా ్వమిని దర్శించుకున్నారు. అనంతరం చిత్తూరులో తెలుగుదేశం పార్టీ నేతలను కలిసి వారికి కృతజ్ఞతలు తెలిపారు. తదుపరి తిరుపతి పట్టణంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలతో మాట్లాడారు. ఆదివారం టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడిని కలవనున్నారు. శ్రీకాంత్ వెంట ఆ పార్టీ యువనేతలు గొట్టిపాటి హరికృష్ణ, పోకూరు రాంబాబు, గోచిపాతల మోషే, కందుకూరు ప్రాంతానికి చెందిన రావుల రవి, వినోద్‌రెడ్డి, మాజీ సర్పంచ్ భాస్కర్‌రావు, రాచగల్లు శివయ్య,విశ్వనాధపురం సర్పంచ్ బొల్లినేని నాగేశ్వరరావులు ఉన్నారు.

## ఎంపిడివో అప్రమత్తతతో ప్రయాణికులకు తప్పిన ప్రమాదం

**బిట్రగుంట, మార్చి 18 ప్రభాతవార్త** బోగోలు మండలం కప్పరాళ్ళతిప్ప జాతీయ రహదారిపై శనివారం అకాల వర్షం కురుస్తున్నప్పుడు చెన్నై నుండి గుంటూరు వైపు వెళ్తున్న కారు డివైడర్‌ని ఢీకొనడంతో భార్యాభర్తలకు తీవ్ర గాయాలయ్యాయి. భార్య నిండు గర్భిణీతో వుండటంతో స్వయంగా ఎంపిడివో ఆర్.గోవిందరావు తన కారులో గాయపడిన వారిని కార్యాలయ సిబ్బంది సహకారంతో ప్రధమ చికిత్స కోసం కోవూరుపల్లి పిహెచ్‌సి వైద్యశాలకు తరలించి మెరుగైన వైద్యం కోసం కావలికి తరలించి వారి ప్రాణాలను కాపాడారు.

## రూ 75 లక్షల ఎర్రచందనం దుంగలు పట్టివేత



**కావలి, మార్చి 18 ప్రభాతవార్త** కావలి పట్టణం ఉత్తరశివార్లలో మద్దూరుపాడులోని అన్నపూర్ణ రైస్‌మిల్లు వద్ద వున్న గోడౌన్‌పై ఫారెస్ట్ టాస్క్‌ఫోర్స్ బృందం ఆకస్మికంగా దాడులు నిర్వహించింది. ఈ దాడులలో 75 లక్షల రూపాయలు విలువ చేసే 816 కిలోల తూకం కల్గిన 28 ఎర్ర చందనం దుంగలు స్వాధీనం చేసుకున్నారు .తొలిసారిగా కావలి ప్రాంతంలో ఒక గోడౌన్‌లో ఎర్ర చందనం దుంగల డంప్ పట్టుకోవడం ఒక్కసారిగా కావలి ప్రజలు ఉలిక్కిపడ్డారు. వివరాలు ఇలావున్నాయి. టాస్క్‌ఫోర్స్ ఎస్పీ కె.చక్రవర్తి ఆదేశాల మేరకు డిఎస్పీ మురళిధర్ ఆధ్వర్యంలో ఆర్ఐ కృపానంద, ఆర్ఎస్ఐ ఆలీబాషా బృందం శనివారం తెల్లవారుజామున ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ టాస్క్‌ఫోర్స్ బృందం రాపూరు నుంచి తనిఖీలు చేపడుతూ కావలి అన్నపూర్ణ రైస్ మిల్లు సమీపంలో అనుమానస్పదంగా వున్న వ్యక్తుల్ని చుట్టుముట్టారు. ముగ్గురు పట్టుబడగా మరో ముగ్గురు పరారయ్యారు. దీంతో కావలి ఫారెస్ట్ బీట్ పరిధిలో వున్న ఎర్ర చందన దుంగల డంప్‌ను గుర్తించారు.

**అరెస్ట్ అయిన స్మగ్లర్లు వీరే...**

నెల్లూరు పట్టణానికి చెందిన గల్లా ఉదయ్‌భాస్కర్, బద్వేల్‌కు చెందిన అబ్బు భాస్కర్, బాలయపల్లికి చెందిన రియాజ్‌లను అరెస్ట్ చేసినట్లు సిఐ చంద్రశేఖర్ తెలిపారు. ఏర్పెడుకు చెందిన మణి, సుధాకర్, రైల్వే కోడూరుకు చెందిన దశరధనాయుడులు తప్పించుకొని పారిపోయారని వారి కోసం గాలిస్తున్నామన్నారు. ఈ కేసును సిఐ చంద్రశేఖర్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఆపరేషన్‌లో పాల్గొన్న అధికారులను డిఐజి సెంథిల్‌కుమార్ అభినందించారు. రివార్డ్స్ ప్రకటించారు.

## రెడ్‌క్రాస్‌కు ఎన్నికలకు నామినేషన్లు 26న

**నెల్లూరు మార్చి 18, ప్రభాతవార్త-వైద్యం** ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నెల్లూరు జిల్లా శాఖ ఎన్నికలు నిర్వహణకు ఆశాఖ ప్రెసిడెంట్, కలెక్టర్ కేవిఎన్.చక్రధర్‌బాబు తమకు ఆదేశాలు జారీ చేశారని జిల్లా సహకార శాఖ అధికారి, ఎన్నికల నిర్వహణాధికారి తిరుపాల్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 26న కస్తూర్బా కళాక్షేత్రంలో సమావేశం నిర్వహించి ఎన్నికల ద్వారా రెడ్‌క్రాస్ కమిటీకి 15మంది సభ్యులను ఎన్నుకునేందుకు నామినేషన్లను స్వీకరిస్తామన్నారు. ఆరోజు మధ్యాహ్నం 12నుంచి 1గంట వరకు ఈ నామినేషన్ల ప్రక్రియ ఉంటుందన్నారు. నామినేషన్ ఫీజు రూ.1000 చెల్లించాల్సి ఉంటుందన్నారు. నామినేషన్‌ఖ ఫారాలు ఎన్నికల అధికారి నుంచి ఉచితంగా పొందవచ్చన్నారు. అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి నామినేషన్లను స్క్రూట్నీ చేసి పోటీలో ఉన్నవారి వివరాలను ప్రకటిస్తామన్నారు. నామినేషన్‌ల ఉపసంహరణకు అదే రోజు సాయంత్రం 5గంటల వరకు గడువు ఇస్తామన్నారు. కమిటీ సభ్యులకు పోటీ లేకుండా అదే రోజు సాయంత్రం ఏకగ్రీవమైనట్లు ప్రకటిస్తామన్నారు. ఒక వేళ పోటి ఉంటే ఏప్రిల్ 2న ఎన్నికలు నిర్వహిస్తామని డీసీఓ తిరుపాల్‌రెడ్డి తెలిపారు. ఆత్మకూరు, చేజర్ల, కలువాయి, కొడవలూరు, మర్రిపాడు, ఉదయగిరి, విడవలూరు, నెల్లూరు బ్రాంచ్‌లకు నగరంలోని రెడ్‌క్రాస్ కార్యాలయంలో ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఎన్నిక నిర్వహిస్తామన్నారు. కావలి, బోగోలు, దుత్తలూరు, కలిగిరి, కందుకూరు, కొండాపురం, వింజమూరు బ్రాంచ్‌లకు కావలిలోని రెడ్‌క్రాస్ కార్యాలయంలో ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. ఓట్ల లెక్కింపు 3న జరుగుతుందని పేర్కొన్నారు. గెలుపొందిన వారిని ప్రకటిస్తామని, అనంతరం సభ్యులు 4న రెడ్‌క్రాస్ సంస్థకు చైర్మన్‌ను, వైస్ చైర్మన్, ట్రెజరర్‌లను ఎన్నుకుంటారని వెల్లడించారు.

## పిడుగుపాటుకు రైళ్ళ పరుగుకు అంతరాయం



**బిట్రగుంట, మార్చి 18 ప్రభాతవార్త** విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని బిట్రగుంట రైల్వే స్టేషన్‌లో శనివారం అకాల వర్షం, ఉరుములు, మెరుపులతో పిడుగులు పడటంతో రైల్వే స్టేషన్‌లోని ప్యానల్ బోర్డు దెబ్బతినింది. దీంతో సిగ్నలింగ్ వ్యవస్థ పనిచేయకపోవడంతో ఉదయం 10.40 గంటల నుండి 12.15 గంటల వరకు వివిధ రైల్వే స్టేషన్లలో పలు ఎక్స్‌ప్రెస్ రైళ్ల పరుగుకు అంతరాయం ఏర్పడింది. యుద్ధప్రాతిపదికపై రైల్వే సిబ్బంది మరమ్మతులు చేయడంతో తిరిగి యధావిధిగా రైళ్లు నడిచాయి.

## షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి, కార్యాచరణ ప్రణాళికపై సమీక్ష



**నెల్లూరు అర్బన్, మార్చి18, ప్రభాతవార్త** షెడ్యూల్డ కులాల అభివృద్ధి కార్యచరణ ప్రణాళిక అమలైన శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ క్యాపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ చక్రధర్‌బాబు సంబంధిత అధికారులతో సమీక్షించారు.సమాజంలో షెడ్యూల్డ్ కులాల ప్రయోజనం పొందేలా మరియు వారి అభివృద్ధికి తగిన నిధుల కేటాయించేలా ప్రభుత్వం యొక్క సామాజిక- ఆర్థిక ఎస్‌సిల కో సం రూపొందించిన అభివృద్ధి కార్యాచరణ ప్రణాళిక(డిఎపిఎస్‌సి)ను జిల్లాలో పటిష్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి కార్యాచరణ ప్రణాళిక మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో అభివృద్ధి అమృత జలధార,యువ పారిశ్రామికవేత్తల పథకం తదితర పథకాలను సంబంధించిన ఎస్‌సి లబ్ధిదారులను గుర్తించి వారికి మరింతగా ఆర్థిక వెసులుబాటు కల్పించేలా చర్యలు తీసుకోవాలని,సంబంధిత వివరాలను వారం రోజుల్లో సమర్పించాలని జిల్లా కలెక్టర్ చక్రధర్‌బాబు అధికారులకు ఆదేశించారు. అసిస్టెంట్ కలెక్టర్ విద్యాధరి,ఎల్‌డిఎం శ్రీకాంత్ ప్రదీప్‌కుమార్,ఎస్‌సి కార్పొరేషన్ ఈడి సారయ్య,డ్వామా పిడి వెంకట్రావు,భూగర్భ జలశాఖ,పరిశ్రమశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షల్లో ఇద్దరు విద్యార్థుల డీబార్

**నెల్లూరు,మార్చి18 ప్రబాతవార్త-విద య** శనివారం జిల్లాలో జరిగిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో నెల్లూరు రూరల్ మండలం దనలక్ష్మీపురం లోని శ్రీచైతన్య జూనియర్ కళాశాల పరీక్షాకేంద్రంలో సెంటర్-ఎ, సెంటర్-బి లలో మాల్ ప్రాక్టీసుకు పాల్పడుతున్న ఇద్దరు విద్యార్థులను అధికారులు డీబార్ చేశారు. కాగా శనివారం జరిగిన పరీక్షల్లో 24169మంది విద్యార్థులు పరీక్షలో పాల్గొనాల్సి ఉండగా 23641హాజరైయ్యారు. 528మంది గైర్హాజరైయ్యారు. ఒకేషనల్ విద్యార్థులు 1652మంది పాల్గొనాల్సి ఉండగా 1555 హాజరైయ్యారు. 97మంది గైర్హాజరైయ్యారు. మెత్తంగా 625 గైరా ్హజరైయ్యారు. జిల్లాలోని 68కేంద్రాలను ఇంటర్‌బోర్డు అధికారి టి.శేషుకుమారి, ఇంటర్‌బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి టి.వరప్రసాద్, జిల్లా వృత్తి విద్యాశాఖ అధికారి మధుబాబు , డిఈసీ మెంటర్స్, ప్రత్యేక బృందాలు తనిఖీచేశాయి.



## ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డికి సీఎం జగన్ అభినందన



**నెల్లూరు సిటీ,మార్చి18,ప్రభాతవార్త** తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఎన్నికైన పర్వత రెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిని సీఎం జగన్ అభినందించారు.ఎమ్మెల్సీగా డిక్లరేషన్ అందుకున్న చంద్రశేఖర్‌రెడ్డి వెలగపూడి సీఎం కార్యాలంలో మంత్రులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి,రోజా,నెల్లూరు సీటీ ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్,ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసులు,వెంకటగిరి ఇంచార్జ్ నెదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తదితరులు సమక్షంలో ముఖ్యమంత్రి జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.శాలువాతో సత ్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ సందర్భంగా సీఎం జగన్ ఎమ్మెల్సీ చంద్రశేఖరరెడ్డిని అభినందించారు.సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందన్నారు.సమర్ధవంతంగా పనిచేసి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చంద్రశేఖర్‌రెడ్డికి సూచించారు.ఈ కార్యక్రమంలో పర్వతరెడ్డి రానా ప్రమోద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మైనింగ్ అనుమతులపై ప్రజాభిప్రాయ సేకరణ

**సైదాపురం మార్చి 18 ప్రభాతవార్త** మండల పరిధిలోని తురిమెర్ల గ్రామ సమీపంలో ఉన్న ప్రతిపాదిత ప్రాజక్టు సమీపంలో జాయింట్ కలెక్టర్ రోనంకి కూర్మనాద్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్ర మండలి సమక్షంలో మైనింగ్ అనుమతులపై శనివారం ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు.
ఈ సందర్భంగా తురిమెర్ల గ్రామంలోని సర్వేనెంబర్ 295,296 ,490/ఎ ,492,498,508,509/పి ,510/ పిలో ఓపెన్ కాస్టు పద్దతిలో 29.226 హెక్టార్ల విస్తీర్ణంలో చేపట్టే మైకా,క్యాడ్జికి , అలాగే అదే గ్రామంలో సర్వేనెంబర్ 499/ పి,500,501/పి,502/పి , ఓపెన్ క్యాస్ట పద్దతిలో 7.0 హెక్టార్ల విస్తీర్ణంలో చేపట్టే మైకా క్యాడ్జికి సంబంధించి సబ్‌లైన్ మైకా ఎక్స్‌పోర్ట్స్ వారు ప్రభుత్వ అనుమతుల కొరకు ధరఖాస్తు చేయగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజాభిప్రాయసేకరణ అధికారులు చేపట్టారు.ప్రజల అభిప్రాయాన్ని సేకరించి ప్రభుత్వానికి నివేదికలు పంపడం జరుగుతుందని అందుకు అణుగుణంగా మైనింగ్ అనుమతులు ప్రభుత్వం ద్వారా ఇవ్వనున్నట్లు జెసి తెలిపారు.ఈకార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు ఇఇ రాజశేఖర్,మైనింగ్ యాజమాన్యం, ప్రజలు పాల్గొన్నారు.




## రవాణాశాఖ ఉద్యోగులు మనోధైర్యం కోల్పోవద్దు



**నెల్లూరు కార్పొరేషన్, మార్చి18, ప్రభాతవార్త** ఆల్ ఇండియా మోటర్ వెహికల్స్ ఇన్స్పెక్టర్స్ ఫెడరేషన్ వారునిర్వహించిన జూమ్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న రోడ్డు,భవనాల,రవాణాశాఖ ముఖ్యకారదర్శి ప్రద్యుమ్న అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ చిన్నారావుపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు.ఆంధ్రప్రదేశ్ రవాణాశాఖ ఉద్యోగులు అందరూ మనోధైర్యాన్ని కల్పోవద్దని,ప్రభుత్వం తరపున అన్ని సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారనినెల్లూరు ఇంచార్జ్ ఆర్టిఓ కె.మురళిమోహన్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.రాష్ట్రంలోని పలు జిల్లాల అసోసియేషన్ నాయకులతోపాటు ఇతర రాష్ట్రాల మోటార్ వాహనాల తనిఖీ అధికారుల సంఘం నాయకులు కూడా పాల్గొన్నారు.చిన్నారావుపై జరిగిన దాడి హేయమైన దాడిగా అసోసియేషన్ నాయకులు పలువురు తీవ్రంగా ప్రతిఘటించారని పేర్కొన్నారు.గాయపడిన అధికారి కాకినాడ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో తీవ్రమైన ప్రాణాపాయస్థితిలో ఉన్నారని భాదన వ్యక్తపరిచారు.ఆయనకు ఎటువంటి ఇబ్బంది కలుగకూడదని తిరుపతి నుండి హిందూ మతపెద్దలు,నెల్లూరు నుంచి ముస్లిం మతపెద్దలు,ఒంగోలు నుండి క్రిస్టియన్ మతపెద్దలు సర్వమత ప్రార్ధనలు చేస్తున్నారని తెలిపారు.ఇకపై ఇటువంటి దాడులు జరగకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకునేందుకు త్వరితగతిన ప్రణాళికలు సిద్ధం చేస్తామని చెఅప్పరు.కార్యక్రమంలో రవాణా శాఖ మంత్రి పి.విశ్వరూప్ మాట్లాడుతూ ఇకనుంచి తనిఖీల్లో మందస్తు చర్యలు తీసుకున్నామని వివరించాలని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అలాగే ఆలిండియా మెటార్ వెహికల్స్ అసోసియేషన్ అధ్యక్షులు అశ్వక్‌అహ్మద్,కేరళ రాష్ట్రం జనరల్ సెక్రటరీ వాసుదేవ్‌భగత్, మహారాష్ట్ర నాయకులు సంపత్,తమిళనాడు,ఇతర రాష్ట్రాల నాయకులతో పాటు జూమ్ యాప్‌లో నెల్లూరు ప్రాంతీయ కార్యాలయంలో పనిచేస్తున్న మోటార్‌వ వాహన తనిఖీ అధికారులు బాలమురళీకృష్ణ, షేక్.బాబు,కార్తీక్‌పవన్,అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్‌లు పూర్ణచంద్రరావు,స్వప్నిల్ రెడ్డి, రఘురాంరెడ్డి, పరిపాలనాధికారి కిషోర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో వందల ఎకరాల్లో నేలకొరిగిన వరిపైరు



**బిట్రగుంట, మార్చి 18 ప్రభాతవార్త** బోగోలు మండలంలో శనివారం సుమారు 2 గంటల పాటు ఉరుములు, మెరుపులతో కుంభవృష్టిగా ఏకధాటిగా కురవడంతో మండలంలో పలు గ్రామాల్లో కోతకు వచ్చిన వరిపైరు వందల ఎకరాల్లో నేలకు వాలిపోయింది. దీంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.వారం పది రోజుల్లో పంట కోతకు వచ్చే సమయంలో ఈ అకాల వర్షం కన్నీళ్లు తెచ్చిపెట్టిందని వారు విలవిలలాడుతున్నారు. మరికొన్ని చోట్ల కోసిన పంటను వర్షానికి తడవకుండా పట్టలతో కప్పుకోవడానికి రైతులు చాలా ఇబ్బందులు పడ్డారు. ఇదిలావుండగా మరో రెండు రోజుల పాటు కోస్తా జిల్లాల్లో ఉపరితలం ప్రభావం వల్ల భారీ వర్షాలు వుంటాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తుండటంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఈ విషయమై మండల వ్యవసాయాధికారిణి విజయలక్ష్మిని వివరణ కోరగా అకాల వర్షాలకు వరి పంట పడిపోవడం జరిగిందని వర్షపు నీరు చేరకుండా పిల్ల కాలువలు ఏర్పాటు చేసి పొలాల్లోకి నీరు నిల్వకుండా చూసుకోవాలని సూచించారు. పడిపోయిన పంటను నిలబెట్టి దానిపైన 5 శాతం ఉప్పునీటి ద్రావణాన్ని పిచికారి చేస్తే ధాన్యం మొలకెత్తకుండా , రంగు మారకుండా కాపాడుకోవచ్చునని తెలిపారు.



## మృతి చెందిన వాలెంటర్ కుటుంబానికి 5 లక్షలు



**కోవూరు మార్చి 18 ప్రభాతవార్త:** కోవూరు మండలం పడుగుపాడు చంద్రమౌళినగర్‌కి చెందిన వాలింటరీ కొమరగిరి అఖిల మూడు నెలల క్రితం బిడ్డని ప్రసవించి వైద్యశాలలో పిట్స్ వచ్చి మృతి చెందింది. ఈ విషయం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళ్లడంతో వెంటనే స్పందించిన ఆయన 5 లక్షల రూపాయాలు వాలింటర్ కుటుంబానికి మంజూరు చేయగా ఆచెక్కును కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి నివాసంలో వారికి అందజేశారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ సలహామండలి సభ్యులు దొడ్డంరెడ్డి నిరంజన్‌బాబురెడ్డి, కోవూరు మండల పార్టీ అద్యక్షులు నలుబోలు సుబ్బారెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ రామిరెడ్డి మల్లికార్జునరెడ్డి, పడుగుపాడు ఉపసర్పంచ్ అహ్మాద్ తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి పాఠశాలలో సరస్వతీ పూజ



**పొదలకూరు మార్చి 18 ప్రభాతవార్త:** విద్యార్ధులు పఠనాశక్తిని పెంచుకొని ఉన్నత విద్యను అభ్యసించినప్పుడే అనుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చునని అమరావతి పాఠశాల కరస్పాండెంట్ కె సురేష్ అన్నారు. శనివారం పాఠశాలలోసరస్వతీ పూజను విద్యార్ధులు ఉపాధ్యాయులు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మద్యహ్నం నుండి పదోతరగి విద్యార్ధులకు తొమ్మిదో తరగతి విద్యార్ధులు పేర్‌వెల్‌డే వేడుకను ఏర్పాటు చేశారు. పలువురు విద్యార్ధులు పాఠశాలలో ఉపాధ్యాయ బోధనలను సహచరుల అనుబంధాలను నెమరవేసుకు న్నారు. సాంస్కృతిక కార క్రమాలలో భాగంగా విద్యార్ధులు డ్యాన్స్‌లు, పాటలు, క్యామిడి సీన్స్ ప్రదర్శించారు. ఈ కార్యక్రమం అందర్ని అలరించాయి. విద్యార్ధులు బాగా చదువుకొని జీవితంలో ఉన్నతస్ధాయికి చేరుకోవాలని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఆకాంక్షించారు. పాఠశాలలో చివరి సంవత్సరంలో ఉన్న విద్యార్ధులకు ప్రతి సంవత్సరం పేర్‌వేల్‌పార్టీని ఆనవాయితీగా నిర్వహిస్తున్నామని ఇందులో భాగంగానే విద్యార్ధులలో దాగి వున్న నైపుణ్యాన్ని వెలికి తీయ్యడానికి మంచి అవకాశంగా బావిస్తున్నామని అనా న్నరు. ఈకార్యక్రమం విద్యార్ధుల జీవితాలలో అత్యంత గుర్తుండే రోజుగా పాఠశాల విద్యార్ధులు డ్యాన్స్‌లతో అదరగొట్టారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్ధులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వింజమూరులో మిన్నంటిన తెదేపా నేతల సంబరాలు



**వింజమూరు, మార్చి18ప్రభాతవార్త:** వింజమూరు పట్టణంలో శనివారం తెలుగుదేశంపార్టీ నేతలు తూర్పురాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కంచర్ల శ్రీకాంత్ విజయం సాధించి గా సంబరాలను నిర్వహించారు. మండల పార్టీ కన్వీనర్ గొంగటి రఘునాధరెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి విజయోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు .ఈసందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ ప్రస్తుతం జరిగిన శాసనమండలి ఎన్నికలుఅధికార పార్టీ పరిపాలనపై ప్రజా తీర్పును తెలియపరిచిందనా న్నరు . రాయలసీమలో తెలుగుదేశంపార్టీ అపూర్వ విజయాన్ని సాధించడం రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ రాష్టంలో విజయఢంకా మ్రోగించనుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 175సీట్లుకు 175సీట్లు రానున్న ఎన్నికల్లో సాధిస్తామని ప్రగల్భాలు పులుకుతుందని, ప్రస్తుతం వెలువడిన ఫలితాలే వైసిపి ప్రభుత్వ పాలనపై ఉన్న అసంతృప్తి తెలియజేస్తుందన్నారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దంతులూరి వెంకటేశ్వరరావ్, మాజీ కన్వీనర్లు యన్నం రామచంద్రారెడ్డి, గూడానర సారెడ్డి, యువజన నాయకులు గణపం సుదర్శన్‌రెడ్డి, కోడూరు నాగిరెడ్డి, చల్లా శ్రీనివాసులు యాదవ్, నాయకులు పాములపాటి మాల్యాద్రి, సిహెచ్‌వెంకటేశ్వర్లు, షేక్ బాదుల్లా, మునగంటి తిరుపతాచారి, ఎంఎస్‌నాయుడు, రామ్మోహన్, వై.శ్రీనివాసులునాయుడు, గురజాల వాసునాయుడు, కొండపల్లి వెంకటేశ్వర్లునాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల తీర్పు రాష్ట్ర ఉజ్వల భవిష్యత్తుకు బాట



**వింజమూరు, మార్చి18ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పట్టభద్రుల ఓటు తీర్పుతో రానున్న రోజుల్లో రాష్ట్ర ఉజ్వల భవిష్యత్తుకు బాటగా నిలుస్తుందని గుండెమడకల మాజీ సర్పంచ్ బుర్రాల శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. శనివారం గుండెమడకల ప్రధాన కూడలిలోని తెలుగుదేశం స్థూపం వద్ద టిడిపి జెండాను ఎగురవేసి బాణా సంచా కాల్చి స్వీట్లు పంచిపెట్టారు. ఈసందర్భంగా మాజీ సర్పంచ్ శ్రీనివాసులుయాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికార వైఎస్ కాంగ్రెస్‌పార్టీ అరాచకాలను ప్రజలు చీదరించుకుంటున్నారన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్టంలోని ప్రతిపక్ష నేతలపై అణచివేతకు ప్రాధాన్యతనిచ్చిందని దుయ్యబట్టారు .కనుకనే తూర్పురాయలసీమ ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ బలపరచిన అభ్యర్థులు కంచర్ల శ్రీకాంత్, వేపాడ చిరంజీవిరావ్‌లు భారీ స్థాయిలో మెజార్టీని కైవశం చేసుకొని ప్రభుత్వానికి బుద్ధిచెప్పారన్నారు. ఈకార్యక్రమంలో గాలి రామ్మోహన్‌నాయుడు, కరణం రమేష్, కుంకు ప్రభాకర్‌నాయుడు, కరణం సుధీర్, అన్నపురెడ్డి తిరుపాలురెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంచాయితీరాజ్‌శాఖ ఏఇకి షోకాజ్ నోటీసులు

సైదాపురం మార్చి 18 ప్రభాతవార్త సైదాపురం మండలంలో పంచాయితీ రాజ్ శాఖ ఏఇ దయాళ్ కు షోకాజ్ నోటీసులు జారి చేయడం జరిగిందనిఎంపిడిఒ ఎం వెంకటేశ్వర్లు తెలిపారు. ఫిబ్రవరి 15 వతేది నుండి విధులకు గైరు హాజరు అయినందున పలుమార్లు ఫోన్‌లో సంప్రదించినా స్పందించకపోవడంతో షోకాజ్ నోటీసులు జారి చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

# నారాయణలో ఉచిత యూరాలజీ పరీక్షలు

**నెల్లూరు మార్చి 18, ప్రభాతవార్త–వైద్యం:** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలో ఉన్న నారాయణ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలోని యూరాలజీ విభాగానికి చెందిన ప్రొస్టేట్ గ్రంధి, కిడ్నీలో రాళ్ళకు ఉచిత వైద్య పరీక్షల శిబిరాన్ని శనివారం నుంచి ఏప్రిల్ 19 వరకు మాసం పాటు నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హరిప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో యూరాలజిస్టులు డాక్టర్ శ్రీధర్, డాక్టర్ లక్ష్మీరమేష్‌లు మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలో మొట్టమొదట చిన్నపిల్లల యూరాలజీ విభాగాన్ని పూర్తిస్థాయిలో నారాయణ ఆసుపత్రిలోనే ప్రారంభించడం జరిగిందన్నారు. మెట్రోపాలిటన్ నగరాల్లో మాత్రమే అందుబాటులో ఉండే కిడ్నీ మార్పిడి, చిన్నపిల్లల మూత్రాశయ చికిత్సలు పెద్దల్లో మూత్రాశయ వ్యాధులకు ఇక్కడ అధునాతన వైద్యం అందిస్తున్నామన్నారు. ప్రొస్టేట్‌గ్రంథి ,కిడ్నీలో రాళ్ళ వ్యాధులను ప్రాధమిక దశలోనే గుర్తిస్తే ప్రమాద స్థాయిని నివారించవచ్చన్నారు. తమ అభ్యర్థన మేరకు ఆసుపత్రి యాజమాన్యం రూ.2వేలకు పైగా అయ్యే హెల్త్ ప్యాకేజీని ప్రజలకు ఉచితంగా అందిస్తున్నామన్నారు. కన్సల్టేషన్‌తోపాటు స్కానింగ్, ఎక్స్‌రే, సీరం క్రియాటినిన్, మూత్రధార పరీక్ష యూరో ఫ్లోమెట్రీ, హెచ బీ, టీసీ, డీసీలాంటి పరీక్షలు ఉచితంగా నిర్వ హించడమే కాకుండా అవసరమైన వారికి సిటీ స్కానింగ్ సైతం 50శాతం రాయితీతో చేస్తామన్నారు. వయస్సుతో నిమిత్తం లేకుండా కిడ్నీల్లో మూత్ర నాళాల్లో రాళ్ళు ఏర్పడడం, మూత్రంలో మంట, తెలియకుండా మూత్రం కారిపోవడం వంటి సమస్యతో రోగులు వస్తున్నందున ఈ ఉచిత ప్యాకేజీని ఏర్పాటు చేశామన్నారు. అంతే కాకుండా మూత్రాశయ క్యాన్సర్, వాంతులతో కూడిన పక్కటెముకల నొప్పి తదితర వ్యాధులకు వైద్య చికిత్సలు చేస్తున్నా మన్నారు. ఇతర వివరాల కోసం 9640100555, 7331170063 నంబర్లలలో సంప్రదించవచ్చన్నారు. ఈ సమావేశంలో ఆసుపత్రి ఏజీఎం భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఆయుర్వేదంతో సత్ఫలితాలు

**చేజర్ల, మార్చి18ప్రభాతవార్త:** ఆయుర్వేద వైద్యంతో రోగులకు సత్ఫలితాలందుతాయని ఆయుర్వేద వైద్యురాలు సుధారాణి పేర్కొనా న్రు. చేజర్ల మండలం నూతక్కివారికండ్రికలో నిమి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆయుర్వేద వైద్యశిభిరాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా డాక్టర్ సుధారాణి మాట్లాడుతూ ఆయుర్వేద మందులను వినియోగించడం వలన వ్యాధులను వెంటనే నయం చేయలేకున్నా దీర్ఘకాలంలో పూర్తిగా నయమవుతాయన్నారు. ఆయుర్వేదమందులు వాడడం వలన ఎలాంటి దుష్ప్రరిణామాలుండవని ఆమె తెలిపారు. పస్థుత తరుణంలో ఆయుర్వేద వైద్యానికి పాధాన్యత తగ్గుతుందని, ఈవైద్యం గురించి అవగాహన పెంచడం వలన రోగులకు ఇబ్బందికరంగా లేని మందులను ఇవ్వవచ్చన్నారు. ఆయుర్వేద వైద్యం గురించి ప్రచారం నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈశిబిరానికి హాజరైన రోగులకు నిమి ఫౌండేషన్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో మరిన్ని వైద్యశిభిరాలు నిర్వహించాలని ఆమెకోరారు. నిమి ఫౌండేషన్ నిర్వాహకులు పాల్గొన్నారు.



# మనుబోలు వెంకటాచలం మధ్య మూడవ రైల్వే నిర్మాణం పూర్తి





మనుబోలు, మార్చి18, ప్రభాతవార్త మనబోలు వెంకటాచలం మధ్య మూడో రైల్వేలైన్ సౌత్ సెంట్రల్ రైల్వే సేఫ్టీ కమిషనర్ శనివారం ఉదయం ప్రవన్‌జీవ్ సక్సేన వచ్చేశారు. మనబోలు వెంకటాచలం మధ్య మూడో లైన్ నిర్మాణం పూర్తయిన సంగతి తెలిసిందే. విజయవాడ–గూడూరు మధ్య 3వ లైన్ నిర్మాణ పనులున చివరదశకు చేరుకున్నాయి. కెఈసి ఇంటర్నేషనల్ 2019దక్షిణ మధ్య రైల్వే 3వ లైన్ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో విజయవాడ నుండి నెల్లూరు రైల్వే లైన్ రైలు రన్ కూడా పూర్తిచేశారు. శనివారం మనబోలు రైల్వేస్టేషన్ నుంచి వెంకటాచలం వరకు సిఆర్‌ఎస్ సెక్షన్‌పరిశీలనను సౌత్ సెంట్రల్ రైల్వే సేఫ్టీ కమీషనర్ పర్యవేక్షించా రు. ముందుగా ఆయనకు రైల్వే స్టేషన్ ముఖద్వారంవద్ద వేదిక సిద్ధం చేశారు. పూజా కార్యక్రమంలో ఆయన ప్రసాదాలు స్వీకరించారు. రైల్వే అధికారులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. రైల్వేస్టేషన్‌కు సేఫ్టీ కమీషనర్ సక్సేనా సార్ రావడం ఇదే మొదటిసారి. విజయవాడు ఆర్విఎన్‌ఎల్ అధికారి డిఆర్‌ఓ సి కింద్ర బాద్ చెన్నై ఆర్‌వి అన్న అధికారులు రైల్వేశాఖకు చెందిన ఉన్నతాధికారులు మొత్తం ఆయన వెంట నడవటం విశేషం. ముందుగా సక్సేన సార్ రైల్వే స్టేషన్లో సిగ్నల్ వ్యవస్థను అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైల్వే సిగ్నల్ పరిశీలించి మూడో రైల్వే లైన్ సంబంధించిన రైల్వే ట్రాక్ మ్యా ప్ ను, కొత్త సిగ్నల్ వ్యవస్థను అడిగి తెలుసుకు న్నా రు. గంట పర్యవేక్షణ అనంతరం నేరుగా మనబోలు దగ్గర చెర్లోపల్లి రైల్వే3వ లైన్ సిగ్నల్‌ను ప్రత్యక్షంగా చూశారు. హైవే దగ్గర నుండి గోవిందరాజు పురం రైల్వే స్టేషన్ రైల్వే ట్రాక్ వద్దకు వచ్చారు. ఆయన వెంట డిఆర్‌ఎం సురేంద్రమోహన్ ఆర్‌విఎన్‌ఎల్, జిఎమ్ ఉమా మహేష్, ఆర్‌విఎన్‌ఎల్ జిఎంసు బ్ర హ్మణ్యం ,సీనియర్ డిసిఎం నరేంద్ర వర్మ ,సీనియర్ ఓ పి,డి ఈఇ శ్రీనివాస్, సౌత్ సెంట్రల్ రైల్వే చెందినఅనేక మంది ఉన్నతా ధికారు లు, టెక్నిషయన్లు, కంట్రాక్టర్లు, సేఫ్టీ కమీషనర్ వెంట పరుగులు తీశారు. కమీషనర్ విజిట్‌పూర్తికాగానే రైల్వే శాఖ అదికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఆదివారం వెంకటాచలం మనబోలు 3వ లైన్ పైననడుపుతారు. సేఫ్టీ కమీషనర్ ఈ ప్రత్యేక రైతులో ప్రయాణించి ప్రారంభిస్తారని సమాచారం.

# కోనలో వైభవంగా శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహుని కళ్యాణం





**పెంచలకోన(రాపూరు), మార్చి18ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి కళ్యాణం శనివారం వైభవంగా నిర్వహించారు. ఇందులో బాగంగా తెల్ల వారుజామున 4.30 నిమిషాలకు ఆలయంలోని స్వామివారి మూలమూర్తికి ప్రత్యేకంగాఅభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామి వారికి ఆలంకారం, ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. ఉదయం 10.30 లకు స్వామి వారి నిత్య కళ్యాణమండపంలో స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక అలంకారం నిర్వహించి, వేద పండితులు ,వేదమంత్రోచ్ఛరణలతో, భాజా భజంత్రీల మద్య స్వామి, అమ్మవార్ల కళ్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం స్వామివారిని ఉభయదేవేరులతో తిరుచ్చిపై వుంచి తిరుచ్చి ఉత్సవం నిర్వహించి, సహస్ర దీపాలంకరణ మండపంలో సహస్ర దీపాలంకరణ సేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామి, అమ్మవార్లను దర్శించుకోని పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చినభక్తులకు కావలసిన బోజన, వసతి, ఏర్పాట్లును ఆలయ సహాయక కమీషనర్ కోవూరు జనార్ధన్ రెడ్డి, సిబ్బంది, పి.లక్ష్మీనారాయణ, సారధి తదితరులు పర్యవేక్షించారు.

# నరకాసురుని వధకు మించి పండుగ చేసుకుంటున్న ప్రజలు

నెల్లూరు మార్చి 18, ప్రభాతవార్త–వైద్యం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజా తీర్పుతో గెలిచిన ఎన్నికల్లో ఒక్కటి కూడా వైసీపీ గెలవలేదని, ఇది ఒక నరకాసురుని వధ రోజున చేసుకునే పండుగ కంటే అంతకు మించి ప్రజలు ఇప్పుడు పండుగ చేసుకుంటున్నారని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అబ్దుల్‌అజీజ్ పేర్కొన్నారు.

శనివారం రూ రల్ నియోజకవర్గ పరిధిలోని వేదాయపాళెం సెం టర్‌లో రాష్ట్ర టీడీపీ కార్యదర్శి జన్ని.రమణయ్య ఆధ్వర్యంలో తూర్పు రాయలసీమ ఎన్నికల విజ యోత్సవ సంబరాలు నిర్వహించారు. కేక్ కట్ చేసి, పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి, డప్పుల మోతలతో రంగులు పూసుకుని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా అజీజ్ మాట్లాడుతూ పట్టభద్రుల ఇచ్చిన తీర్పుతో అధికార పార్టీ అసలు రంగు బయటపడిందన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు బాధలు పడుతున్నారని దీంతో అర్థం చేసుకోవచ్చున్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చేవారే కరువయ్యారన్నారు.

విద్యావంతులు ఇచ్చిన తీర్పు రేపు 2024ఓ జరగబోయే ఎన్నికలకు చిరునామాగా మారబోతోందన్నారు. వైసీపీ చేస్తున్న అరాచకాలు, అన్యాయాలకు రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వారికి చరమగీతం పాడనున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దొడ్డపనేని.రాజానాయుడు, మన్నెం.పెంచలనాయుడు, సాబిర్‌ఖాన్, శైలేంద్రబాబు, రియాజ్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.



## ఉగాది క్యాలెండర్ ఆవిష్కరించిన కమిషనర్



**బుచ్చి మార్చి 18 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలోని శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామిఆశీర్వాదంతో త్రైత సిద్ధాంత ఉగాది తెలుగు క్యాలెండర్‌ను శనివారం మున్సిఫల్ కార్యాలయంలో కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల యువజన అధ్యక్షులు చిరమణ సురేష్ వ్యవహరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఉగాది తెలుగువారికి ఎంతో విశిష్టమైన పండుగ అని వారు తెలిపారు. తెలుగు క్యాలెండర్‌లో పూర్తి స్ధాయిలో పండుగలు, శుభదినాలు క్యాలెండర్‌లో ప్రచురిమౌతాయని అన్నారు. ఉగాది పర్వదినం సందర్భంగా ఆచార్య ప్రబోదానంద యోగీశ్వరుల ఆశీర్వాదాలతో ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఉండాలని వారు కోరారు. అనంతరం క్యాలెండర్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో సోమశేఖర్, అప స్ర్, ఏడుకొండలు, శ్రీనివాసులు, లీలావతి, సుమలత, హారిక రాజేశ్వరి సభ్యులు తదితరులు పాల్గోనా న్నరు.

## ఎన్టీఆర్ విగ్రహం వద్ద విజయోత్సవ వేడుకలు



**కావలి రూరల్, మార్చి 18 ప్రభాతవార్త** తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాన్ని తెలుగుదేశం పార్టీ భారీ మె జార్టీతో విజయం సాధించిన సందర్భంగా శనివారం కావలి వైకుంఠపురం వద్ద వున్న తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహం వద్ద కావలి 31వ వార్డు టిడిపి ఇన్‌చార్జ్ మం చాల ప్రసాద్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి టాపాసులు పే ల్చి స్వీట్లు పంచి విజయోత్స వ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 31వ వార్డు టిడిపి అధ్యక్షులు మక్కిన హరిబా బు, ప్రధాన కార్యదర్శి మద్దసాని మల్లికార్జునరావు, వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి తటవర్తి వాసు, నాయకులు గొర్రిపాటి శోభన్, కాండ్ర భాస్కర్, గుర్రంసుధాకర్, చంద్ర, సాంబయ్య, వెల్లంకిశ్రీనివాసులు, పాటిబండ్ల హరికృష్ణ, గొర్రిపాటి రామకృష్ణయ్య, దేవి ప్రసాద్, శంతన్ దత్తాత్రేయ, మాదాల సుబ్బారావు, కొమ్మి కొండపనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## బిసి హాస్టల్ విద్యార్థులు ర్యాంకులు సాధిస్తారు



**బుచ్చి మార్చి 18 ప్రభాతవార్త** బిసి హాస్టల్స్‌లో పదోతరగతి విద్యార్థులపైన ప్రత్యేక దృష్టిపెట్టినట్లు ఎబిసిడబ్ల్యూ శ్రీదేవి తెలిపారు. బుచ్చిరెడ్డిపాళెంలోని బిసి బాలుర వసతి గృహాన్ని సందర్శించిన సందర్భంగా ఆమె విద్యార్థుల చదువుపట్ల ఆరా తీశారు. బుక్స్ తీసుకొని విద్యార్థులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు బిసి హాస్టల్స్‌లో పదోతరగతి విదా ్యర్థులు తప్పకుండా ర్యాంకులు సాదిస్తారని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వం వారికోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుందని ఆమె తెలిపారు. పదో తరగతి విద్యార్థులకోసం ప్రత్యేకంగా టూటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విద్యార్థులకు స్పెష్టల్‌గా మెను కూడా ఏర్పాటు చేశారని ఆమె తెలిపారు. బిసిహాస్టల్ వార్డన్ రమణయ్యని ఆమె ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల పట్ల ఆయన తీసుకుంటున్న శ్రద్ధను ఆమె ప్రశం సించారు. మెనుతో పాటు విదా ్యర్థుల చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని అన్నారు. అలాగే సిబ్బందిని కూడా ఆమె అభినందించారు. ఈకార్యక్రమంలో వార్డన్ రమణయ్య, సిబ్బంది, విద్యార్థులున్నారు.

## పదోతరగతి విద్యార్థులకు పరీక్ష అట్టలు పంపిణి



**బుచ్చి మార్చి 18 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని దామరమడుగు హైస్కూల్‌లో 10 వతరగతి చదువుతున్న 80 మంది విద్యార్థులకుపరీక్ష అట్టలను, ప్యాడు, పెన్ను, తదితర వస్తువులను మెగాస్టార్ చిరంజీవి జిల్లా యూత్ ప్రెసిడెంట్ మార్కెట్ సురేష్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులందరికి ఆల్‌దిబెస్టు చెప్పారు. విద్యార్థులందరు పరీక్షలు బాగా వ్రాయాలని ఆయన కాంక్షించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

# రాబోయే ఎన్నికల్లో టిడిపిదే గెలుపు

**అనంతసాగరం, మార్చి18ప్రభాతవార్త:** రాబోయే ఎన్నికల్లో టిడిపి గెలుపు ఖాయమని, నారాచంద్రబా బు నాయుడు ముఖ్యమంత్రి తథ్యమని అనంతసాగరం మండల టిడిపి యువత అధ్యక్షుడు చల్లా నరసారెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ నాలుగేళ్ళకే జగన్ ప్రభుత్వం పట్ల మొహం మొత్తిందని రుజువైందని, తమ నాయకుడు 30ఏళ్ళుగా నిరవధికంగా సిఎం గా ఉంటాడని కలలు కన్న వైసిపి నాయకులను పట్టభద్రుల ఎన్నికలు ఖంగుతినిపించిందన్నారు. జగన్ ప్రభుత్వం పట్ల ప్రజల్లో గూడు కట్టుకున్న అసంతృప్తిపై పట్టభద్రుల ఓట్లతో బట్టబయలైందన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికలకు సెమీ ఫైనల్స్‌గా భావించిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్ట భద్రులు ,విద్యావంతులు వైసిపిని మట్టికరిపించారన్నారు. 2024లో జరిగే ఫైనల్స్‌లోను ఇవే ఫలితాలు వెల్లడవుతాయని స్పష్టమైన సంకేతాలు కన్పిస్తున్నాయన్నారు ఈ విజయం పట్టభద్రులు, యువత ప్రజా విజయం. చేతకాని, పనికిరాని దుర్మార్గపాలనకు వ్యతిరేకంగా ప్రజలు తీర్పు ఇచ్చి తెలుగుదేశం పార్టీకి బ్రహ్మరథం పట్టిన పట్టభద్రులు, యువతకు ధన్యవాదాలు తెలిపారు.

## బాధితులకు కాకర్ల ఆర్థిక సహాయం



**ఉదయగిరి మార్చి 18 ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని పలు గ్రామాలలో కాకర్ల చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులుకాకర్ల సురేష్ శనివారం విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో తమ దృష్టికి వచ్చినబాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారు. ముందుగా తెలుగుదేశం పార్టీబలపరచిన ఎంఎల్‌సి అభ్యర్థి కంచెర్ల శ్రీకాంత్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకుఉదయగిరి నియోజకర్గంలోని పట్ట భద్రులందరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఉదయగిరి మండలం కృష్ణంపల్లి గ్రామానికి చెందిన ప్రజలతో మమేకమై గ్రామ సమస్యలనుఅడిగి తెలుసుకున్నారు. ప్రమాదంలో కాలుకోల్పోయిన కృష్ణంపల్లి గ్రామానికి చెందినపూజర్ల రమణారెడ్డికి 20 వేల రూపాయాలు ఆర్థిక సహాయాన్ని అందించారు. అనంతరంఉదయగిరిలోని బిసి కాలనీకి చెందిన పక్షవాతంతో బాదపడుతున్న షేక్ అహ్మద్‌భాషాను పరామర్శించారు. వారికుటుంబసభ్యులతో మాట్లాడి అతని ఆరోగ్యపరిస్థితి వివరాలు అడిగి తక్షణ సహాయంగా ఆకుటుంబానికి 20 వేల రూపాయాలు ఆర్థిక సహాయం అందించారు. అదే కాలనీకి చెందిన అహ్మద్‌భాషా పక్షవాతంతో బాదపడుతుండగా అతనికి పదివేల రూపాయాలు ఆర్థిక సహాయం అందించారు. ఊపిరితిత్తుల క్యాన్సర్‌తో బాదపడుతున్న షేక్ బషీర్‌కు పది వేల రూపాయాలు సహాయంగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గ్రామాలలో ఏదైనా సమస్యలు ఉన్న కుటుంబం ఇబ్బందులలో ఉన్నా తన ట్రస్టు ద్వారా సహాయం చేసేందుకు వెనుకాడేది లేదని

తనదృష్టికి తీసుకొని వచ్చిన వెంటనే తక్షణ సహాయం అందిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ పెండ్యాల మాదవ్‌రావు, తెలుగుదేశం పార్టీ లీగల్ అడ్వైజర్ లాయర్‌రామారావు, జూనియర్ లాయర్ షరీఫ్, పెండ్యాల పుల్లయ్య, కంచం రెడ్డి, చిన్ననారాయణరెడ్డి, మన్నెబాల తిరుపతయ్య, నారాయణ, మేడేపల్లి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## దాతృత్వానికి నిర్వచనం గుంటుపల్లి మాలకొండయ్య



**ఉదయగిరి మార్చి 18 ప్రభాతవార్త** ఉదయగిరి మండలం గండిపాళెం గ్రామంలోని జిఎంకె ట్రస్టు అధినేత గుంటుపల్లి మాలకొండయ్య చౌదరి మరోసారితన దాతృత్వం చాటుకున్నారు. 4 సంవత్స రాల క్రితం గండిపాళెంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పాఠశాలల సముదాయం ప్లాన్ దాఖలు రహదారులు గండిపాళెం ఆశ్రమం నుండి పెదిరెడ్డి పల్లి వెల్లే దారి వరకు రోడ్డుకి ఇరువైపుల సుమారు 14 వందల చెట్లను తీసుకొని వచ్చి నాటడం జరిగింది. ఆ చెట్లు జంతువుల బారిన పడకుండా మొక్క దశలో ఉండగా వాటి చుట్టు ఇనుప కంచెను వేసి జాగ్రత్తగా పెంచుతు వర్షాభావ సమయాలలో తన సొంత ఖర్చులతో ట్యాంకర్ ఏర్పాటు చేసి నీటి సరఫరా చేయడం జరిగింది. చెట్ల యొక్క బాగోగులు మరోసారి చూస్తు సుమారు లక్షరూపాయాలు ఖర్చ చేసి చెట్ల చెట్టు పాదాలు తీయించి వాటికి నీటిని సరఫరా చేస్తు మొక్కలను మరోసారి జీవం పోశారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలు సొంతఖర్చులతో చెట్లునాటి గ్రామాన్ని హరిత వనంగా మార్చిన గుంటుపల్లి మాలకొండయ్య చౌదరికి ప్రత్యే ధన్యవాదాలు తెలిపారు.

## ప్రపంచ తెలుగు సమాఖ్య ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు



**నెల్లూరు సిటీ, మార్చి18, ప్రభాతవార్త** ప్రపంచ తెలుగు సామాఖ్య నెల్లూరు ప్రాంతీయ కమిటీ నిర్వహణలో ఎంపీ ప్రభాకర్‌రెడ్డి మార్గనిర్దేశనంలోఉగాది వేడుకలు నిర్వహిస్తున్నామని ప్రపంచ తెలుగు సమాఖ్య సంస్కృతిక అధ్యక్షులు పివి సాయి, ప్రాంతీయ కమిటీ అధ్యక్షులు బాలరామయ్య తదితరులు తెలిపారు. మినీ బైపాస్ రోడ్డులోని విపిఆర్ నివాసంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రపంచ తెలుగు సమాఖ్య అధ ్యక్షులు డాక్టర్ వి.ఎల్ ఇందిరా దత్తు ఆధ్వర్యంలో ఎన్నో ఏళ్లుగా పలు సంస్కృతిక సేవా కార్యక్రమాలను దేశవిదేశాల్లో నిర్వహిస్తున్నామన్నారు.

కరోనా కారణంగా రెండేళ్లుగా నిర్వహించలేక పో తుయామని ఈ ఏడాది అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభా కర్‌రెడ్డి సారధ్యంలో నెల్లూరు గొలగమూడి విపిఆర్ కన్వెన్షన్ సెంటర్లో మార్చి 19వ తేదీ ఆదివారం సా యంత్రం 5గంటలకు ఉగాది వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో భాగంగా పంచాంగ శ్రవణం, కూచిపూడి నృత్యం, సాహిత్య రూపకం తదితర ప్రదర్శనల ద్వారా మన సాంస్కృతి సంయప్రదాయాలను ప్రతిబించే విధంగా ఉగాది వేడుకలకు ఆహ్వానం పలుకుతున్నామన్నారు. ఉగాదివేడుకలకు అధిక సంఖ్యలో కళాభిమానులు, సాంస్కృతిక అభిలాషులు, హాజరై కార్యక్రమానికి సభాధ్యక్షులుగా ప్రపంచ తెలుగు సమాఖ్య అధ్యక్షులు డాక్టర్ వి.ఎల్ఇందిరాదత్తు వ్యవహరిస్తారని తెలిపారు. ముఖ్య అతిథిగా మంత్రికాకాణిగోవ ర్ధన్‌రెడ్డి ,గౌరవ అతిథిగా ప్రపంచ తెలుగుసమాఖ్య ఉపాధ్యక్షులు ఎంపీవేడిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిహాజరవుతారని తెలిపారు.

## టిడిపి నేతల సమావేశం

**కందుకూరు, మార్చి18, ప్రభాతవార్త** టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు శనివారం పలువురు టిడిపి నేతలతో సమావేశమైయ్యారు. నియోజకవర్గానికి చెందిన మండల పార్టీ అధ్యక్షులతో పాటు పలువురు నేతలతో ఎమ్మెల్సీ ఎన్నికల గురించి చర్చించారు. టిడిపి అభ్యర్థి శాసనమండలి సభ్యుడిగా ఎన్నికైన డాక్టర్ కంచర్ల శ్రీకాంత్‌కు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పలువురు అభినందనలు తెలియజేయడం జరిగింది. రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేసే అంశాలపై చర్చించారు.


## పబ్లిక్ నోటీసు

### భాగస్వాముల పదవీ విరమణ

శ్రీ రాగిళ్ల శ్రీనివాసులు, S/o Mr. R. రామమూర్తి మరియు Mr. రాగిళ్ళ రమకృష్ణ, S/o Mr. R. రామమూర్తి, జనవరి 31, 2023 నుండి కంపెనీ క్రియాశీల భాగస్వాములుగా పదవీ విరమణ పొందారని మేము తెలియజేస్తున్నాము.

M/s. శివాని షాపింగ్ మాల్ వారి రిజిస్టర్డ్ (45 of 2019) కార్యాలయం D.No. 37-1-203, బాపూజీ మార్కెట్ ఎదురుగా, ఒంగోలు - 523001, ప్రకాశం జిల్లా మరియు నెల్లూరు (SPSR నెల్లూరు జిల్లా.), కావలి (SPSR నెల్లూరు జిల్లా.), తిరుపతి (శ్రీ బాలాజీ జిల్లా.) మరియు కడప (YSR కడప జిల్లా) లో శాఖ కార్యాలయాలు ఉన్నాయి. ఈ నోటీసుకు సంబంధించి ఏదైనా వ్యక్తి, కంపెనీ లేదా సంస్థకు ఏదైనా అభ్యంతరం ఉంటే, ఈ నోటీసును ప్రచురించిన తేదీ నుండి ఏడు (7) రోజులలోపు దయచేసి పేర్కొన్న సంస్థను సంప్రదించండి. ఏడు (7) రోజుల వ్యవధి ముగిసిన తర్వాత, ఎటువంటి అభ్యంతరం ఆమోదించబడదు లేదా ఆమోదం పొందదు మరియు సంస్థ మరియు పైన పేర్కొన్న రిటైర్డ్ భాగస్వాములు ఏ విధంగానూ దేనికి బాధ్యత వహించరు.


## వేలం పాటల ద్వారా స్వామి వారిక గత ఏడాది కంటే రూ.17.26లక్షల ఆదనపు రాబడి



**పెంచలకోన(రాపూరు), మార్చి18ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం నందు శనివారం నిర్వహించినబహిరంగ వేలంలో స్వామి వారికి గత ఏడాది కంటే ఈ ఏడాది 17 లక్షల 26 వేల ఆధనపు రాబడి వచ్చినట్లు దేవస్థానంసహాయక కమీషనర్ కోవూరు జనార్ధన్ రెడ్డి తెలిపారు. ఏప్రిల్ 1 వతేది 2023 నుండి మార్చి 31 తేది 2024 వరకు ఒక సంవత్స రపు కాలపరిమితికి సంబందించి నిర్వహించిన బహింరగ వేలం ద్వారా ఈ రాబడి వచ్చిందన్నారు. టెంకాయిలు, పూజాద్రవ్యములుకు రూ..65,55,000లు కు .పాడగా గత ఏడాది వీటికి రూ.55లక్షలు మాత్రమే నన్నారు. కొబ్బరి చిప్పలు పోగుచేసుకునేందుకు గత ఏడాది రూ.27,30,000లు కాగా ఈ ఏడాది రూ.34,01,000లు మాత్రమే నన్నారు. ఈ ఏడాది వేలం పాటల ద్వారా స్వామి వారికి రూ.17.26లక్షల ఆదనపు రాబడి వచ్చిందన్నారు. ఈ వేలం పాటలలో సహాయక కమీషనర్‌కోవూరు జనార్ధన్ రెడ్డితో పాటు ప్రధానర్చకుడురామయ్యస్వామి, సిబ్బంది లక్ష్మీనారాయణ, సారథి, ఏఎస్ఐవెంకటేశ్వరరావు తదితరులున్నారు.

## యంఎల్‌సీగా కంచర్ల శ్రీకాంత్ గెలుపు పట్ల టిడిపి నేతలు సంభరాలు

**రాపూరు, మార్చి18ప్రభాతవార్త** తూర్పు రాయలసీమ యంఎల్‌సీగా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బలపరిచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ 34,110 ఓట్ల మేజరిటితో విజయం సాధించడం పట్ల శనివారం రాపూరులో తెలుగుదేశం పార్టీనాయకలు సంభరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల ఆధ్యక్షుడు దందోలు వెంకటేశ్వర రెడ్డిమాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆభ్యర్తి విజయం కోసం వెంకటగిరి మాజీ ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ నియోజకవర్గంలోవిస్తృతంగా పర్యటించి పార్టీ బలపరిచిన అభ్యర్థి విజయానికి కృషి చేశారన్నారు. దీంతో పాటు మండలంలోని తెలుగుదేశం పార్టీనాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించి, ఆధికార పార్టీ వ్యతిరేక ఓట్లను సాధించి పార్టీ అభ్యర్థి విజయానికిదోహదం చేశారని తెలిపారు. ఈ సందర్భంగా స్థానికంగా వున్న పెట్రోలు బంకు నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి, పెద్దఎత్తున టపాసులు కల్చి సంబరాలు నిర్వహించుకున్నారు. అనంతరం నాయకులకు, కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నువ్వుల శివరామ కృష్ణ, పచ్చిగళ్ల రత్నం, మహిళా నాయకురాలు వెంకటరమణ్మ, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు వున్నారు.

## శ్రీగోపాలకృష్ణయ్య స్కూల్‌లో మెడికల్ క్యాంపు




**బుచ్చి మార్చి 18 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని శ్రీగోపాలకృష్ణయ్య స్కూల్‌లో మెడికల్ క్యాంపు నిర్వహించారు. విద్యార్థులకు బుచ్చిరెడ్డిపాలెం ఎస్ఆర్ డెంటల్ క్లీనిక్ జావిద్ వైద్యపరీక్షలు నిర్వహించారు. దంత రక్షణకు తీసుకోవాల్సి న జాగ్రత్తలు గురించి ఆయన విద్యార్థులకు పలు సూచనలు ఇచ్చారు. సుమారు 100 మంది విద్యార్థులకు దంతవైద్యపరీక్షలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో కరస్పాండెంట్ నేలనూతల శ్రీదర్ మాట్లాడుతు విద్యార్థులు ఆరోగ్యంగా విజ్ఞానవంతులైనప్పుడే ఈదేశం బాగుపడుతుందని అందుకు ప్రతి విద్యార్థి ఆరోగ్యం పట్ల జాగ్రత్త తీసుకొని రాబోయే జీవితమంతా కూడా ఆరోగ్యంగా ఆనందంగా ఉండాలని కోరారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఉన్నత శిఖరాలు అదిరోహించాలి



**సంగం మార్చి 18 ప్రభాతవార్త** సంగం మండలం వెంగారెడ్డిపాలెం గ్రామంలో మెయిన్ స్కూల్‌లో ఉగాది పురస్కరించుకొని ఉపాధ్యాయులు సరస ్వతీ పూజాకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి వ్యవహారించారు. ఈ సందర్భంగా పూజ కార్యక్రమాల అనంతరం ఆయన మాట్లాడుతు ప్రభుత్వం విద్యార్థులకు అనే వసతులు కల్పిస్తుందని ప్రతి ఒక్కరు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆయన కోరారు. పాటూరు శ్రీనివాసమ్మ అనే మహిళ విద్యార్థులకోసం పది వేల రూపాయాలు డిపాజిట్ చేశారు. ఆవడ్డితో పిల్లలకు ఏటా ప్రైజలు ఇవ్వడం అభినందనీయమని సర్పంచ్ ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆమెను సన్మానించారు. దాతలు ముందుకు వచ్చి పాఠశాల అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. అనంతరం విద్యార్థులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఈశ్వరయ్య, చిలుకోటి విజయలక్ష్మీ, అంగన్‌వాడీ వర్కర్ సుగుణమ్మ, ఆయా లక్ష్మీ, ఎఎన్ఎం రాజమ్మ, ఆశావర్కర్ వాణి, హెచ్‌డబ్ల్యూ, అంగన్‌వాడీ, మెయిన్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## తన మొదటి జీతంతో తండ్రి పేరు మీద పేదల ఆకలితీర్చిన పోస్టల్ ఉద్యోగిని



**కావలి, మార్చి 18 ప్రభాత వార్త** కావలి పట్టణం పోస్టల్ ఉద్యోగిగా పనిచేస్తున్న ఆర్.పుష్పావతి తన మొదటి జీతంతో తండ్రి పేరు మీద పేదలకు భోజనం ప్యాకెట్లు పంపిణీ చేసి ఆకలితీర్చారు. అందరి ప్రశంసలు అందుకున్నారు. కావలి సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర ఆధ్వర్యంలో కావలి పట్టణం కాలేరుగుంట సమీపంలో నివసిస్తున్న పేదలైన గిరిజనులకు శనివారం ఆమె భోజన ప్యాకెట్లు అందజేశారు. తండ్రి ఆర్.పెదబాలనాయుడు పేరు మీద భోజన ప్యాకెట్లు పంపిణీ చేశారు. భవిష్యత్‌లో కూడా తన తండ్రి పేరుతో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని పోస్టల్ ఉద్యోగిని తెలిపారు.

## కామాక్షితాయి సన్నిధిలో రాతిమండపం నిర్మాణానికి శ్రీకారం



**బుచ్చి మార్చి 18 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి సన్నిధిలో హైదరాబాద్‌కు చెందిన కొలన్ రాజారెడ్డి ,పూజిత దంపతులు సుమారు 5 లక్షల రూపాయాలు వ్యవయంతో రాతిమండపం నిర్మించి కాశీలో ప్రవహించే నర్మదా నదీజలంతో అభిషేకించిన శివలింగం ప్రతిష్టించుటకు శనివారం దేవస్దానం చైర్మన్ పుట్టా లక్ష్మీసుబ్రమణ్యంనాయుడు దంపతులు,దాత కుటుంబ సభ్యులు,ఆలయ పాలక మండలి సభ్యులు తిరువాయిపాటి నందకుమార్, ముంగరశివకుమార్, గుంటూరు కామేశ్వరీ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దేవస్దానం ప్రాంగణంలో ఉత్తర భాగమున ఉన్న స్దలం నందు పూజా కార్యక్రమాలు,భూమిపూజ నిర్వహించారు. ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చరణ నడుమ పూజా కార్యక్రమలు నిర్వహించారు.

## ఉగాది నాటికి ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి



**వెంకటాచలం మార్చి 18 ప్రభాతవార్త** ఉగాది నాటికి పక్కా గృహాలు పూర్తి చేసి గృహ ప్రవేశాలు చేసేందుకు అదికారులు నాయకులు కృషి చేయాలని మండల ప్రత్యేక అదికారిణి ఉపారాణి అదికారులకు సూచిం చారు.మండల పరిదిలోని హౌసింగ్ డే సందర్బంగా ఇడిమేపల్లి, ఈదగాలి,ఎర్రగుంట జగన్నలేవుట్‌లను హౌ సింగ్ ఏఈ వెంకటేశ్వర్లుతో కలిసి శనివారం పరిశీలించారు.అనంతరం అమె మాట్లడుతూ ప్రభుత్వ సిమెంట్ ఇసు క,స్టీల్,అందజేస్తుందని త్వరితగతిని ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవలన్నారు.పోదుపు సంఘంలో ఉన్న లబ్దిదారులకు 35000 వేలు తీసుకోని నిర్మానాలు చేపట్టాలన్నారు.ఉగాది నాటికి అదికారులు ఇచ్చిన టార్గట్ పూర్తి చేయలన్నారు. సచివాలయంలో ఉండే ఇంజనీరింగ్ అస్టింట్‌లు లబ్దిదారులకు అందుబాటులో ఉండి త్వరిత గతిననిర్మాణాలు పూర్తిచేయలన్నారు.ఈకార్యక్రములో వర్క్ఇన్స్ క్టేర్ అక్మల్ లబ్దిదారులు పాల్గోన్నారు

## విఎస్‌యు మెన్ గేమ్ టోర్నమెంట్‌లో కావలి అధ్యాపకులు ప్రతిభ



**కావలి రూరల్, మార్చి 18 ప్రభాతవార్త** ఎస్‌కెఆర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల వారు శనివారం నిర్వహించిన విక్రమ సింహపురి యూనివర్శిటీ మెన్ గేమ్స్ టెర్నమెంట్‌లో విక్రమ సింహపురి కావలి అధ్యాపకులు విజయం సాధించడం జరిగింది. షటిల్ బ్యాట్‌మెంటన్ సింగిల్స్‌లో సి.హెచ్.మణికంఠ, బ్యాట్‌మెంటన్ డబుల్స్ సి.హెచ్.మణికంఠ, డాక్టర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, టేబుల్ టెన్నీస్ సింగిల్స్‌లో మణికంఠ విన్నర్స్‌గా నిలిచారు. టెన్నీస్ సింగిల్స్ విభాగంలో రన్నర్ సాధించారు. ఈ విజయం సాధించిన అధ్యాపకులను కళాశాల ప్రిన్సిపాల్ చిలుమూరు శ్రీనివాసరావు అభినందనలు తెలిపారు. .

## అంబరాన్నంటిన తెలుగుతమ్ముళ్ళ సంబరాలు



**కావలి, మార్చి 18 ప్రభాతవార్త** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి అభ్యర్ధులు అత్యధిక మెజార్టీతో గెలుపొందడంతో కావలి పట్టణంలో టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో ట్రంకురోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద శనివారం తెలుగు తమ్ముళ్ళు కేరింతలు కొడుతూ సంబరాలు నిర్వహించారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా టిడిపి నేతలు, కార్యకర్తలు హర్షధ్వానాల మధ్య నిర్వహించిన సంబరాలు అంబరాన్నంటాయి. భారీ స్థాయిలో బాణాసంచా కాల్చారు. భారీ కేక్‌ను కట్ చేసి అందరికి పంపిణీ చేశారు. ఎన్టీఆర్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జై తెలుగుదేశం అన్న నినాదాలతో ఆ ప్రాంతం మారుమోగింది. అనంతరం జరిగిన కార్యక్రమంలో టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు మాట్లాడారు. 2024 ఎన్నికలకు ఈ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలే నిదర్శనమన్నారు. 9 జిల్లాల్లో 105 నియోజకవర్గాలలో ఎన్నికలు జరిగితే ఎటువంటి ఫలితాలు వచ్చాయో రాష్ట్ర ప్రజలందరూ గమనించారన్నారు. జగన్‌రెడ్డి ప్రభుత్వంపై విద్యావంతులకు ఎంత వ్యతిరేకత వుందో అర్ధమైందన్నారు. ప్రజల గొంతు నిక్కేస్తే రాష్ట్రాన్ని అదోగతి పాలుచేస్తే ఇలాంటి తీర్పే వస్తుందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలలో రాష్ట్ర ప్రజలు సంబరాలు చేసుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో 175 నియోజకవర్గాలకు గాను 105 నియోజకవర్గాలలో సెమీ ఫైనల్ లాంటి ఎన్నికలు జరిగాయన్నారు. అభివృద్ధి లేకుండా రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తే ఏమవుతుందనడానికి ప్రజలు సరైన తీర్పు ఇచ్చారన్నారు. రానున్న ఎన్నికలలో ఇలాంటి ఫలితాలే పునరావృతమవుతాయన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారం చేపడుతుందన్నారు. ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు గద్దెనెక్కి రాష్ట్రాన్ని గాడిలో పెడతారన్నారు. తూర్పు, పశ్చిమ,ఉత్తరాంధ్ర, రాయలసీమ పట్టభద్రుల ఎన్నికలలో ఓట్లు వేసి గెలిపించిన వారందరికి మాలేపాటి ధన్యవాదాలు తెలిపారు. వైసిపికి తగిన బుద్ధిచెప్పేలా మంచి తీర్పు ఇచ్చినందుకు పట్టభద్రులకు వందనాలు చెప్పారు. ఈ కార్యక్రమాలలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, టిడిపి నేతలు మన్నవ రవిచంద్ర, గుత్తికొండ కిషోర్, జ్యోతిబాబురావు, మండవ వెంకట్రావు, మొగిలి కల్లయ్య, తటవర్తి వాసు, ఉప్పుటూరి బాలగురుస్వామి, దేవకుమార్ మాదిగ, ద్రోణాదుల వెంకట్రావు, టిడిపి నేతలు, కార్యకర్తలు, మహిళలు భారీ ఎత్తున తరలివచ్చి పాల్గొన్నారు.

## ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి ఉత్సవాన్ని వైభవంగా నిర్వహిద్దాం



**నెల్లూరు సిటీ,మార్చి18,ప్రభాతవార్త** సింహపురి గ్రామదేవత ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి ఉగాది ఉత్స వాన్ని వైభవంగా నిర్వహించాలని నెల్లూరుఎంపీ రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు.ఉగాది సందర్భంగా దేవస్థానంలో ఉత్స వ ఏర్పాట్లపై సంబంధిత అధికారులు,ఆలయ కమిటీ సభ్యులు,స్థానిక నేతలతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆదాల మాట్లాడుతూ ఈ నెల 22వ తేదీన జరగనున్న ఉగాది ఉత్స వం ఆనవాయితీగాజరుగు తోందన్నా రు.కార్పొరేషన్,పోలీస్,తదితర శాఖల సమన్వయంతో ఎటువంటి లోటుపాట్లు జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు,సిబ్బందికి సూచించారు.కార్పొరేటర్లు,వైసిపి నేతలు స్వచ్ఛందంగా ఈ ఉత్స వంలోపాల్గొని భక్తులకు సేవలు అందించాలన్నారు.అనంతరం ఉత్స వ కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్‌ను ఎంపీ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ ఆర్.శ్రీనివాసరావు,ఆలయ కార్యనిర్వహణ అధికారి పెంచలవరప్రసాద్,విజయడైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి,డిసిసిబి మాజీ చైర్మన్ ఆనం విజయకుమార్‌రెడ్డి తదితరులుపాల్గొన్నారు.

## అడవులను సంరక్షించుకోవడం ప్రతి ఒక్కరి భాద్యత



రాపూరు,మార్చి18ప్రభాతవార్త అడవులను సంరక్షించుకోవడం ప్రతి ఒక్కరి భాద్యత అని అటవీశాఖ రాపూరు రేంజ్ అధికారి రవీంద్ర బాబు తెలిపారు.అడవులలో నిప్పు నివారణలపై అవగాహనా కార్యక్రమాన్ని ఆయన రాపూరు మండంలోని మల్లమ్మగుంట, గుండవోలు,పంగిలిగ్రామాలలో శనివారం తన సిబ్బందితో కలసి నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అడవులను సంరక్షించుకోవడంప్రతి ఒక్కరి భాద్యత అని,అడవుల కాపాడటం ద్వారా జీవ వైవిద్యాన్ని కాపడవచ్చని తెలిపారు. అడవులను కాపాడుటం ద్వారా కలుష్యాన్ని నివారించ వచ్చని తెలిపారు. అడవులలోకి వెల్లినప్పుడు సిగిరెట్లు కాల్చి వేయడం, నిప్పు రవ్వలు రాజేసి మంటలు వేయడంచేయరాదదని తెలిపారు.అటవీశాఖ సిబ్బంది పెద్ద ఎత్తున ఆయా గ్రామాల ప్రజలు పాల్గోన్నారు.

## కిడ్నీ వ్యాధి గ్రస్తునికి యంసీ పౌండేషన్ రూ.25 వేల ఆర్ధిక సాయం



**రాపూరు,మార్చి18ప్రబాతార్త** రాపూరు మండలంలోని పంగిలి గ్రామానికి చెందిన కీడ్నీ వ్యాధి గ్రస్తునికి జిల్లా కేంద్ర సహకార బ్యాంకు మాజీ ఛైర్మన్,ఉదయగిరి నియోజకవర్గం వైసిపి పరిశీలకుడు మెట్టుకూరు ధనుంజయ రెడ్డి యంసీ పౌండేషన్ ద్వారా శనివారంరూ. 25 వేల ఆర్ధిక సాయాన్నివైద్య చికిత్స ల నిమిత్తం ఆందజేశారు. పంగలి గ్రామానికి చెందిన నంద్యాల కోటేశ్వర రావు చాలాకాలంగా ముత్రపిండాల వ్యాధితో బాదపడుతున్నారు. దీనికి తోడు భాదితునికి రెండు కళ్లు కూడా కనిపించక అనేక అవస్థలుపడుతున్నాడు. దీంతో గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు భాదితుడి విషయాన్ని రాపూరు యంపీపీ చెన్ను బాలకృష్ణా రెడ్డిదృష్టికి తీసుకువెల్లారు. దీంతో ఆయన జిల్లా కేంద్ర సహకార బ్యాంకు మాజీ ఛైర్మన్ మెట్టుకూరు ధనుంజయ రెడ్డికి పరిస్దితినివివరించారు. దీంతో ఆయన యంసీ పౌండేషన్ ద్వారా రూ. 25 వేల ఆర్ధిక సాయాన్ని శనివారం రాపూరు మండల వైసిపికన్వినర్ నల్లవడ్ల వెంకటరమణా రెడ్డి ద్వారా ఈ మొత్తాన్ని వైద్య చికిత్స ల నిమిత్తం భాదితునికి ఆందజేశారు. భాదితునికి సాయం అందజేతలో తూమాయి గ్రామ సర్పంచ్ పైడిపూల చంద్రమోహన్,మండల వైసిపి నాయకులు మూరంరెడ్డి మధుసూధన్ రెడ్డి, కూకాటి పెంచలయ్య,గోళ్ల వెంకటేశ్వర్లు, మూరంరెడ్డి వినయ్ రెడ్డిలు వున్నారు.

## బాలకృష్ణారెడ్డినగర్‌లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న శివబ్రహ్మాం



**కావలి, మార్చి 18 ప్రభాతవార్త** కావలి పట్టణ బాలకృష్ణారెడ్డినగర్ సాయిబాబా గుడి సమీపంలో నివసిస్తున్న వల్లబోదుల శివబ్రహ్మాం(31) ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకొని శనివారం ఆత్మహత్య చేసుకున్నాడు. రూరల్ పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలావున్నాయి. నెల్లూరు కిసాన్‌నగర్‌కు చెందిన శివబ్రహ్మాంకు, కావలి బాలకృష్ణారె డ్డినగర్‌కు చెందిన పుణ్యవతికి ఐదు సంవత్స రాల క్రితం వివాహమైంది. కొయ్య పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్న శివబ్రహ్మాం సంవత్స రం క్రితం కావలికి వచ్చాడు. బాలకృష్ణారెడ్డినగర్‌లోని సాయిబాబా గుడి వద్ద అద్దె ఇంట్లో నివసిస్తున్నాడు. ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ కలహాలతో శివబ్రహ్మాం ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు. మూడు నెలల క్రితం అనారోగ్యంతో చిన్నకుమారుడు మృతి చెందినట్లు తెలిపారు. రూరల్ ఎస్ఐ వెంకట్రావు కేసు నమోదు చేసి పోస్టుమార్టమ్ కోసం మృతదేహాన్ని కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు.

## వైద్యశాఖలో హెచ్‌ఈపై విచారణ

**నెల్లూరు మార్చి 18, ప్రభాతవార్త-వైద్యం** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో హెల్త్ ఎడ్యుకేటర్‌గా పనిచేస్తున్న మహిళా ఉద్యోగి సునీతపై నకిలీ డెత్ సర్టిఫికేట్ సంబంధించి శనివారం విచారణాధికారిగా పల్నాడు జిల్లా అడిషనల్ డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ పద్మావతి నెల్లూరుకు వచ్చి సునీతను విచారించారు. డెమో సెక్షన్‌లో హెల్త్ ఎడ్యుకేటర్‌గా పనిచేస్తున్న ఓ మహిళా ఉద్యోగితోపాటు, మహ్మదాపురం పీహెచ్‌సీలో మరో హెల్త్ ఎడ్యుకేటర్ కనకరత్నం పనిచేస్తున్నారు. వీరిద్దరికి చట్టబద్ధంగా పదోన్నతి త్వరలోనే రాబోతోంది. అయితే మహిళా ఉద్యోగి తన భర్త మరణ ధృవీకరణ పత్రానికి సంబంధించి నకిలీది జత చేసిందంటూ కనకరత్నం ఆమెపై డైరెక్టర్ ఆఫ్ హెల్త్‌కు ఫిర్యాదు చేశారు.
ఇందువల్ల ప్రమోషన్‌కు సంబంధించిన కౌన్సిలింగులో మొదట ప్రాధాన్యత ఆమెకే వచ్చి ఖాళీగా ఉన్న నెల్లూరు వైద్యశాఖలోనే ఆమె కొనసాగే అవకాశం ఉందని తెలిపారు. సీనియర్ అయిన తాను ఇతర జిల్లాలకు పోవాల్సి వస్తుందని, ఇది అన్యాయమంటూ ఆయన మెడికల్ డైరెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో ఆయన ఫిర్యాదును ప్రాథమికంగా పరిశీలించి ఇటీవల కాలంలో ఆ మహిళా ఉద్యోగిని సునీతను సస్పెండ్ కూడా చేయడం జరిగింది. ఇందుకు సంబంధించి పూర్తి విచారణ చేయాలని వైద్యశాఖ డైరెక్టర్ పల్నాడు జిల్లాకు చెందిన అడిషనల్ డీఎంహెచ్‌ఓ డాక్టర్ పద్మావతి విచారణాధికారిగా నియమించ డంతో ఆమె విచారించారు. ఈ విచారణ సందర్భంగా తాను ఏ తప్పు చేయలేదని, నకిలీ సర్టిఫికేట్ సమ ర్పించలేదని దురుద్దేశ్యంతోనే తనను ఇరికించారని సునీత పేర్కొంది. దీంతో ఫిర్యాదు దారుడు కనకరత్నం తన దగ్గర ఆధారాలున్నాయంటూ విచారణాధికారికి అందచేశారు. అన్ని పరిశీలించిన విచారణాధికారి నివేదికను తయారు చేసి వైద్యశాఖ డైరెక్టర్‌కు పంపుతానని తెలిపారు.

## హోరాహోరీగా బాల్‌బ్యాడ్మింటన్ పోటీలు



**కావలి, మార్చి 18 ప్రభాతవార్త** కావలి డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాల ఆవరణంలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి బాల్‌బ్యాడ్మింటన్ పోటీలు హోరాహోరీగా జరుగుతున్నాయి. రెండో రోజైన శనివారం వివిధ జిల్లాల నుంచి బాలబాలికల క్రీడాకారులు హోరా హోరీగా తలపడి గట్టి పోటీ ఇస్తున్నారు. శ్రీకాకుళం, గుంటూరు, నెల్లూరు జిల్లాల బాలికలు ఈ పోటీలలో తమ సత్తాను చాటి చెప్పి సెమీ ఫైనల్స్‌కు వచ్చారు. ప్రకాశం, కర్నూలు, కృష్ణా జిల్లాలకు చెందిన బాలుర క్రీడాకారులు ప్రతిభను చాటిచెప్పి సెమీ ఫైనల్స్‌లో నిలిచారు. ఆదివారం జరగనున్న ఫైనల్స్‌లో బాలురు, బాలికలు సెమీ ఫైనల్స్ దాటుకొని ఫైనల్స్‌లో విజయదుందుభి మోగించేందుకు సిద్దంగా వున్నారని బాల్‌బ్యాడ్మింటన్ రాష్ట్ర అధ్యక్షులు వి.జయశంకర్ తెలిపారు.

## సినీ టివి అవార్డు వేడుకలకు పలువురు ప్రముఖులకు ఆహ్వానం



**కావలి, మార్చి 18 ప్రభాతవార్త** ప ల్నాడు జిల్లా నరసరావుపేటలో ఈ నెల 24వ తేది విశ్వజనసీ ఫౌండేషన్ ప్రధ మ వార్షికోత్స వం సందర్భంగా నిర్వ హిస్తున్న సినీ, టివి అవార్డు వేడుకలకు కావలి పట్టణంలోని పలువురు ప్రము ఖుల్ని శనివారం ఆహ్వానించారు. విశ్వ జననీ ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ బొగ్గారపు బ్రహ్మానందం కావలికి వచ్చి పలువురు ప్రముఖులను సత్కరించి ఆహ్వానపత్రాలు అందజేశారు. కావలి పట్టణ జమున కాంప్లెక్స్‌లోని కార్యాలయంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, వైసిపి నేత ఈతముక్కల మురళిని కలిసి ఆయన ఆహ్వానించారు. ప్రముఖ వ్యాపారవేత్త జి.కాశీవిశ్వనాధం, సినీ నటులు, షార్ట్‌ఫిలిం మేకర్ మొగల్ సిరాజ్, జేడీ ఫౌండేషన్ కన్వీనర్, రెడ్‌క్రాస్ ప్యాట్రన్ మాకినేని అరుణను సత్కరించి వేడుకలకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా బ్రహ్మానందం మాట్లాడారు. రెండు తెలుగు రాష్ట్రాలలో కనీవినీ ఎరుగని రీతిలో భారీ స్థాయిలో సిని, టివి అవార్డుల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. దీన్ని విజయవంతం చేయాలని కోరారు.

## 21న ఆర్‌ఎస్‌ఆర్‌లో మెగా జాబ్‌మేళా

**బిట్రగుంట, మార్చి 18 ప్రభాతవార్త** బోగోలు మండలం కతనూతలలోని ఆర్‌ఎస్‌ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో ఈ నెల 21వ తేదిన ఆల్‌స్ట్రమ్ మేజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ పి.వీరనారాయణరెడ్డి తెలిపారు. 30 ఐటి, నాన్ ఐటి కంపెనీలతో నిర్వహించే ఈ జాబ్‌మేళాలో 10వ తరగతి నుండి డిగ్రీ, పిజి, బిటెక్ అర్హత కల్గిన వారు పాల్గొనవచ్చునని తెలిపారు. పాల్గొనే నిరుద్యోగులు వారి బయోడేటా, ఆధార్‌కార్డు, అర్హత సర్టిఫికేట్లు జెరాక్స్ కాపీలతో పాటు పాస్‌పోర్టు సైజు ఫొటోలు తీసుకురావాలని ఆయన సూచించారు.

## జీజీహెచ్ ఏడీగా బాధ్యతలు స్వీకరించిన ఏడుకొండలు



**నెల్లూరు మార్చి 18, ప్రభాతవార్త-వైద్యం** నగరంలోని దర్గామిట్టలో ఉన్న ప్రభుత్వ సర్వజన పెద్దాసుపత్రి అసిస్టెంట్ డైరెక్టర్‌గా శనివారం చేవూరి.ఏడుకొండలు బాధ్యతలు స్వీకరించారు. ఆయన తన 28 ఏళ్ళ సర్వీసును రాష్ట్ర హెడ్ క్వార్టర్‌లోనే కొనసాగించారు. ఉమ్మడి రాష్ట్ర రాజధాని హైదరాబాదు విభజన అనంతరం విజయవాడలో డైరెక్టరేట్‌లో ఇప్పటి వరకు విధులు నిర్వహించారు. అక్కడ ఏఓగా బాధ్యతలు నిర్వర్తిస్తూ ప్రమోషన్‌పై తొలిసారిగా నెల్లూరు పెద్దాసుపత్రికి ఏడీగా వచ్చారు. ఆయన స్వస్థలం గుంటూరు జిల్లా గుండువారి లక్ష్మీపురం. ఒంగోలులోని జడ్పీ పాఠశాలలో పదవ తరగతి చదువుకున్న ఆయన ఇంటర్, డిగ్రీ ఒంగోలు మంగమ్మ కళాశాలలో చదివారు. ఆంధ్రా యూనివర్శిటీలో ఎంఏ పూర్తి చేసిన ఆయన 1995లో గ్రూప్-బీ ద్వారా డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ విభాగంలో ఉద్యోగాన్ని సాధించారు. జూనియర్ అసిస్టెంట్, సీనియర్ అసిస్టెంట్, ఏఓ, ప్రస్తుతం ఏడీగా వివిధ హో దాల్లో పనిచేశారు. ఆయన సొంత జిల్లా ప్రకాశం అయినప్పటికీ నెల్లూరు జిల్లా పొదలకూరుకు వారి కుటుం బసభ్యులు వచ్చి స్థిరపడ్డారు. తద్వారా నెల్లూరు జిల్లాతో అనుబంధం ఏర్పడింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పెద్దాసుపత్రిలో రోగులకు మంచి సౌకర్యాలు కల్పించేందుకు, పారిశుద్ధ్య, ఇతర కాంట్రాక్టు సిబ్బందికి సకాలంలో6 జీతాలు వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు.

# వర్షానికి వరి పంట నష్టం.. లబోదిబోమంటున్న రైతన్నలు





**కావలి రూరల్, మార్చి 18 ప్రభాతవార్త** కావలి మండలంలో శనివారం ఉన్నపళంగా కురిసిన భారీ వర్షానికి వరి పంటకు నష్టం వాటిల్లడంతో రైతన్నలు లబోదిబోమంటున్నారు. వరి కోతకు వచ్చిన సమయంలో కురి సిన భారీ వర్షానికి రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఆరుగాలం పండించిన పంటను అమ్ముకొని వచ్చిన డ బ్బులతో పెట్టుబడికి తెచ్చిన అప్పులు తీర్చుకుందామనుకొన్న పరిస్థితుల్లో భారీ వర్షం రైతులను నిండా ముం చింది. కావలి మండలంలో దాదాపు 8 వేల ఎకరాల్లో వరి పంట వేశారు. అందులో 60 శాతం పంటను కోసి రైతులు అమ్ముకున్నారు. మిగిలిన 40 శాతం వరి పంట మండల పరిధిలోని జాతీయ రహదారికి తూర్పున వున్న గ్రామాలు గౌరవరం, చెంచుగానిపాళెం, తాళ్ళపాళెం, మన్నంగిదిన్నె, తుమ్మలపెంట, ఆనెమడుగు, సర్వాయపాళెంలలో కొంత మేరకు ఈ వర్షానికి దెబ్బతిని పైరు పూర్తిగా వంగిపోయి నేల మట్టమైందని రైతులు వాపోతున్నారు. కొత్తపల్లి, బుడమగుంట ప్రాంతాలలో దాదాపు 250 పుట్ల వరి ధా న్యం కోసి కల్లాల్లో ఆరబోసి వుండగా ఒక్కసారిగా పడిన వర్షానికి తడిచిముద్దయింది. కొంతమంది పట్టలు కప్పుకోవడంతో నష్టంగా కొంతవరకు తగ్గింది. ఇలాగే వర్షం కురిస్తే నేలకు ఒంగిపోయిన వరి ఇంకా దెబ్బతిని ధాన్యం నేలపాలవుతుందని రైతులు ఆవేదన చెందుతున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే స్పందించి దెబ్బతిన్న వరి ధాన్యాన్ని అంచనా వేసి నష్టపరిహారం అందించాలని రైతులు వేడుకుంటున్నారు.

## అకాల వర్షంతో నష్టం

**చేజర్ల,మార్చి18ప్రభాతవార్త:** మండలంలో శనివారం కురిసిన అకాల వర్షంవలన తీవ్రంగా నష్టపోయారు. మామిడిచెట్లపై మామిడికాయలు, పిందెలు రాలిపోవడం, నిమ్మకాయలు రాలిపోవడంతో రైతులు తీవ్ర అవ స్థలు ఎదుర్కొన్నారు. వేసవికాలంలో నిమ్మకాయలకు మంచి గిరాకీ ఉంది. ఇప్పటివరకు కోయకుండా ఆపిపె ట్టుకున్న నిమ్మకాయలు గాలులకు రాలిపోయాయి. కొన్నిచోట్ల నిమ్మచెట్లు , వేళ్ళతోపాటు నేలకొరిగాయి. నూతక్కివారికండ్రికలో మూడుఎకరాల్లో సాగుచేసిన మునగచెట్లు పూర్తిగా పడిపోయాయి. కోతకు వచ్చిన వరిపైరు పూర్తిగా తడిసి ముద్ద అయ్యింది. కొన్నిచోట్ల పైరుమొత్తం నేలపై వాలింది. కొంతమంది రైతులు కోసి ఆరబోసి ఉన్న ధాన్యం ముద్ద అయ్యింది. మొత్తంమీద అకాల వర్షం రైతులకు తీవ్ర నష్టం కలిగించింది. మండలంలోని పలు ప్రాంతాల్లో వరికోతలు జరుగుతుండడం , మరికొన్ని చోట్ల పైరు కోతకు వచ్చింది. ఈదశలో వర్షం పడడం వలన రైతులకు తీవ్ర ఇబ్బంది కలిగింది. అలాగే పచ్చిశనగ పంట కూడా కోతకు వచ్చిన దశలో వర్షం పడడం వలన కాయలు రాలిపోయి మొలకెత్తే ప్రమాదం ఏర్పడింది.